
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 34.7, కనిష్ఠం 19.6
నిజామాబాద్
జిల్లా వార్తలు
3
శనివారం 17 ఫిబ్రవరి 2024





• కంఠేశ్వర్ ఆలయ ఆవరణలో రథోత్సవ దృశ్యం



ఘనంగా కంఠేశ్వర జాతర

- రథోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులు
- కోలాహలంగా ఆలయ పరిసర ప్రాంతాలు



రథయాత్రకు పూజలు చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 16: జిల్లా కేంద్రంలోని నీలకంఠేశ్వర ఆలయ జాతర ఘనంగా ప్రారంభమైంది. రథసప్తమి వేడుకల్లో భాగంగా శుక్రవారం ఈ జాతర ప్రారంభం కాగా వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయంలో ఉదయం నుంచే దర్శనం చేసుకున్నారు. ప్రతియేడు జాతరలో భాగంగా రథసప్తమి రోజు రథోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ రథోత్సవం చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దేవాదాయ శాఖ చేపట్టిన ఏర్పాట్లతో రథాన్ని ఆలయం నుంచి తల్లిగోరు వరకు తాళ్లతో లాగారు. భక్తులతో పాటు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు కూడా ఈ రథోత్సవంలో పాల్గొన్నారు. ఏటా జరిగే ఈ జాతర కోసం భారీగా భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసర ప్రాంతం కోలాహలంగా మారింది. ఆలయం చుట్టూ ఏర్పాటు చేసిన దుకాణాల వద్ద సందడి నెలకొంది. రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు.



• జాతరలో భక్తుల కోలాహలం



• కొనుగోళ్లతో సందడే సందడి



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

• నిజామాబాద్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ జెండా ఎగరాలి • మహేష్‌గౌడ్, షబ్బీర్ అలీల సన్మాన సభలో మాజీ మంత్రులు జీవన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పక్కన మహేష్‌కుమార్, షబ్బీర్‌అలీ, సుదర్శన్‌రెడ్డి, మండవ



మహేష్‌గౌడ్, షబ్బీర్ అలీలను సన్మానిస్తున్న పార్టీ నేతలు

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 16: కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీకి వచ్చే ఎన్నికల్లో ఓటు అడిగే నైతికత లేదని ఎంపీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీని బొంద పెడతారని మాజీ మంత్రులు జీవన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డిలు అన్నారు. ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసి ప్రభుత్వ సలహాదారుడిగా బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా జిల్లాకు వస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీర్ అలీలకు శుక్రవారం జిల్లా కాంగ్రెస్, నగర పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత సన్మానం సభకు ముఖ్య అతిథిగా హాజరైవారు మాట్లాడారు. చక్కెర ఫ్యాక్టరీలు తెరిపించాలంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని ప్రస్తుత ఎంపీ చెబుతున్నారని ప్రస్తుతం కేంద్రంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వమేకదా మరి ఎందుకు తెరిపించడం లేదని వారు ప్రశ్నించారు. క్రూడాయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ రేట్లు ఎందుకు తగ్గించడం లేదో కేంద్ర ప్రభుత్వం జవాబు చెప్పాలన్నారు. కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి చుట్టాల కోసం కాంట్రాక్టులు ఇచ్చిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని ఆయన చేసిన పాపాల వల్లే ప్రాజెక్టు బీటలు వారిందన్నారు. మహేష్‌కుమార్‌గౌడ్‌కు దక్కిన ఎమ్మెల్సీ పదవి పార్టీకి దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. షబ్బీర్ అలీ పేదల పక్షాన ఉండేందుకే ప్రభుత్వ సలహాదారుడిగా నియమించిందన్నారు.

ఇచ్చిన హామీల అమలుకు కృషి : షబ్బీర్ అలీ

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు కృషి చేస్తుందని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. ఇటీవలే 25వేల ఉద్యోగాలను వారం రోజుల వ్యవధిలో ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. వచ్చే రోజుల్లో మార్కెట్ కమిటీ, ఇతర నామినేటెడ్ పోస్టులను, గ్రామాలలో, డివిజన్‌లలో ఇందిరమ్మ కమిటీలను వేయనున్నామని పార్టీ నాయకులకు వాటిలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి ఎంపీ సీటును కాంగ్రెస్ గెలుచుకుంటుందన్నారు.

పనిచేసే వారికి పదవులు వస్తాయి : మహేష్‌కుమార్

ఎక్కడో రహత్‌నగర్ అనే మారుమూల గ్రామంలో పుట్టిన తనకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చిందని పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పదవులు వస్తాయి అన్నదానికి తానే ఉదాహరణ అని పార్టీ కార్యకర్తలంతా ఓపికగా పార్టీ కోసం పనిచేయాలని ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 65 రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీర్ అలీలను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు ఆకుల లలిత, అరికెల నర్సారెడ్డి, నాయకులు గడుగు గంగాధర్, తాహెర్‌బిన్ హందాన్, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, నగర అధ్యక్షుడు కేశవేణు, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు...

ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసి, ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులై మొట్టమొదటిసారి జిల్లాకు వచ్చిన మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీర్ అలీలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఇందల్వాయి టోల్ గేట్ నుంచి మొదలుకొని డిచ్‌పల్లి, బోర్గాం(పి) మీదుగా ఎల్లమ్మగుట్ట మీదుగా మున్నూరుకాపు సంఘం వరకు ర్యాలీ నిర్వహించారు. నగరంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీ తదితరులు గజమాలతో సన్మానించారు.


ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో జాప్యం వద్దు

• కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 16: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో జాప్యానికి తావు లేకుండా సకాలంలో చార్జిషీట్ దాఖలు చేసి దర్యాప్తును వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశంలో ఆయన సీపీ కల్మేశ్వర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందే విధంగా చూడాలన్నారు. జిల్లాలోని మూడు డివిజన్‌ల పరిధిలోని నమోదైన కేసులను పరిశీలించడంతో పాటు కేసులు ఆలస్యం కాకుండా చూడాలన్నారు. పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో ముందు కెళ్లాలన్నారు. న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్న కేసుల్లో ఎప్పటికప్పుడు లీగల్ ఒపీనియన్ తీసుకోవాలన్నారు. బాధితులకు ప్రభుత్వం తరఫున అందాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. పెండింగ్ ట్రయల్ కేసులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, ఆర్‌డీవో వినోద్‌కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి శశికళ, బీటీడబ్ల్యూవో నాగరావుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, పక్కన సీపీ



వేతన వెతలు!

- జీతాలు రాక గెస్ట్ లెక్చరర్ల అవస్థలు
- ముగుస్తున్న విద్యాసంవత్సరం
- జిల్లా వ్యాప్తంగా 59 మంది గెస్ట్ లెక్చరర్లు
- పట్టించుకోని ఇంటర్ బోర్డు అధికారులు

బోధన్ రూరల్, ఫిబ్రవరి 16: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే అతిథి అధ్యాపకులకు మూడు, నాలుగు నెలలకోసారి వేతనాలు రావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ పస్తులతోనే పాఠాలు చెబుతున్నారు. జిల్లాలో 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 59 మంది అతిథి అధ్యాపకులుగా పని చేస్తున్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను జూన్ నెల నుంచి కళాశాలలకు హాజరవుతున్నప్పటికీ ఇప్పటి వరకు మూడు నాలుగు నెలలకు ఒకసారి మాత్రమే ఇంటర్ బోర్డ్ వేతనాలు చెల్లిస్తుంది. 2023 ఫిబ్రవరి బడ్జెట్‌లో అతిథి అధ్యాపకులకు 12 నెలలకు వేతనం అందజేయాలని అందులో ప్రతినెలా వేతనం తప్పకుండా ఇవ్వాలని అధికారులను అసెంబ్లీ సాక్షిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశించినా ఫలితం లేకుండా పోయింది.



డీఐఈవో రఘురాజ్‌కు వినతి పత్రం అందజేస్తున్న గెస్ట్ లెక్చరర్లు (ఫైల్)

ఆటో రెన్యువల్ లేదు

అతిథి అధ్యాపకులకు ఆటో రెన్యువల్ చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్ బోర్డు కొత్త నోటి ఫికే షన్ జారీ చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి పాటుపడుతూ కొత్త నోటిఫికేషన్ వేయడంతో అతిథి అధ్యాపకులు కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం కొత్త నోటిఫికేషన్ చెల్లదని, పాత వారినే కొనసాగించాలని ఆటో రెన్యువల్ ఇవ్వాలని తీర్పు నిచ్చింది. అయినప్పటికీ అప్పటి ఇంటర్ బోర్డు కమిషనర్ కోర్టు ఆదేశాలను బేఖాతర్ చేశారు. దీంతో ఆగ్రహం చెందిన గెస్ట్ లెక్చరర్లు ఇంటర్ బోర్డు ఎదుట ఆందోళనకుదిగారు. వెంటనే రెన్యువల్ ఇస్తూ ఇంటర్ బోర్డు ఆదేశాలు జారీ చేసింది.

నూతన కాంగ్రెస్ ప్రభుత్వంపైనే ఆశలు

ఏటా జూన్ 1 నుంచి మార్చి 31 వరకు గెస్ట్ లెక్చరర్లు పని చేయాల్సి ఉంటుంది. దానికి అనుగుణంగా గత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక శాఖ నిధులు కూడా విడుదల చేసింది. అయినప్పటికీ గెస్ట్ లెక్చరర్ల జీతాలపై ఇంటర్ బోర్డు పట్టింపులేని వైఖరి కనబరుస్తుందని అతిథి అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాసంవత్సరం ముగుస్తున్నా మూడు, నాలుగు నెలలకోసారి వేతనాలు చెల్లించడంతో తాము ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. కొంత కాలంగా కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లుగా విధులు నిర్వర్తిస్తున్న అధ్యాపకులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసింది. అయినప్పటికీ అదే తరహాలో బోధన చేస్తున్న గెస్ట్ లెక్చరర్లపై ఇంటర్ బోర్డు కనికరం చూపకపోగా వేతనాలు చెల్లించకపోవడంతో అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. చేసిన పనికి కూడా జీతం ఇవ్వకపోతే జీవనం సాగించేదెలా అని వారు ఆవేదన వ్యక్తం చే స్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వమైన విద్యా సంవత్సరం ముగిసేలోపు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

ప్రతినెలా వేతనాలు చెల్లించాలి..


: లక్ష్మణ్ చౌహాన్, గెస్ట్ లెక్చరర్లు



అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి. వొకేషనల్ కోర్సుల్లో రెండో పోస్టును పునరుద్ధరించాలి. రెగ్యులర్ ఉద్యోగులకు ఏమాత్రం తీసిపోకుండా బాధ్యతలు నిర్వహిస్తున్న అతిథి అధ్యాపకులకు ఆటో రెన్యువల్ ఇవ్వాలి.

సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..

: రఘురాజ్, డీఐఈవో



జిల్లాలో 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఉన్నాయి. వీటిలో 59 మంది గెస్ట్ ఫ్యాకల్టీగా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ప్రతి మూడు నెలలకో సారి వేతనాలు వస్తున్నాయి. అతిథి అధ్యాప కుల సమస్యలను ప్రభుత్వం తీసుకెళతాను. ప్రతి నెలా వేతనాలు అందేలా చూస్తాను.

నామినేటెడ్ పదవులపై నేతల దృష్టి



- రాష్ట్రస్థాయి నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ల పదవులపై ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేతల నజర్
- సీఎంతో పాటు మంత్రులను కలుస్తూ ప్రయత్నాలు

నిజామాబాద్, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పదవుల కోసం ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేతలు ఎదురు చూస్తున్నారు. హైదరాబాద్‌లోనే మకాం వేసి ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల పాటు పదవులు లేకుండా ప్రతిపక్షంలో ఉన్న నేతలు ఈ దఫా ఎలాగైనా మొదటి జాబితాలోనే నామినేటెడ్ పదవులను తెచ్చుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ త్వరలో రానుండటంతో అలోపే కొన్ని పోస్టులు భర్తీ చేయనుండటంతో ఎవరికి వారే ఈ ప్రయత్నాలను చేస్తున్నారు.

రాష్ట్రంలో 50కి పైగా కార్పొరేషన్లు

రాష్ట్రంలో 50కి పైగా కార్పొరేషన్లు ఉండటం వల్ల ఎక్కువ మందికి వస్తాయని అంచనా వేస్తున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ఎమ్మెల్సీగా పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు అవకాశం ఇచ్చారు. పార్టీలో 40 ఏళ్ల పాటు పనిచేసిన ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి పోటీ చేసి ఓటమిపాలైన మాజీ మంత్రి షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారుడిగా అవకాశం ఇచ్చారు. పార్టీ కోసంనిరంతరం పనిచేస్తుండటం 40ఏళ్లుగా కొనసాగుతుండటంతో గతంలో రెండు దఫాలు మంత్రిగా పనిచేయడం వల్ల ఆయన అనుభవాలను పరిగణలోకి తీసుకొని పదవులు ఇచ్చారు. ఉమ్మడి జిల్లా పరిధిలో పదేళ్లగా సీనియర్ నేతలు కూడా పార్టీ ని పట్టుకొని ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధిష్ఠానం ఆదేశాల మేరకు నియోజకవర్గాల్లో సీట్ల కోసం పోటీలో ఉన్నా వదులుకున్నారు. వీరంతా ప్రస్తుతం తమకు రాష్ట్ర, జిల్లాస్థాయి నామినేటెడ్ పదవులు వస్తాయని భావిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో అన్ని కార్పొరేషన్‌ల చైర్మన్లను భర్తీ చేయనుండటంతో ఉమ్మడి జిల్లా నుంచి ఐదుగురు లేదా ఆరుగురు నేతలకు అవకాశం వస్తుందని అంచనా వేస్తున్నారు.

సీనియర్ నేతలకు అవకాశం

నిజామాబాద్, కామారెడ్డి వ్యవసాయ మార్కెట్‌లు పెద్దవి కావడంతో సీనియర్ నేతలకు అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం. రాష్ట్రస్థాయిలో రాని వారికి జిల్లా స్థాయిలో ప్రొటోకాల్ ఉండే విధంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్లుగా అవకాశం ఇవ్వనున్నారు. నిజామాబాద్ పరిధిలో నుడా కూడా ఖాళీగా ఉంది. దీని పైన కూడా కొంత మంది సీనియర్ నేతలు నజర్ పెట్టారు. రాష్ట్రస్థాయితో పాటు జిల్లా స్థాయిలోనూ కొన్ని నామినేటెడ్ పదవులను పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌కు ముందు భర్తీ చేయనుండటంతో ఉమ్మడి జిల్లాలోని నేతలు పోటీ పడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులను కలుస్తున్నారు. తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. దీర్ఘకాలికంగా పనిచేసిన నేతలు కాంగ్రెస్ రాష్ట్ర ఇన్ చార్జిలతో పాటు ఢిల్లీలోని ఏఐసీసీ నేతలను కూడా కలుస్తూ నామినేటెడ్ పదవుల్లో అవకాశం వచ్చే విధంగా చూడాలని కోరుతున్నారు. ఇప్పటికే కొంత మంది సీనియర్ నేతలకు సంబంధించి వివరాలను తీసుకున్నట్లు తెలవడంతో మిగతా వారు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. పార్టీ కోసం పనిచేయడంతో పాటు సామాజిక వర్గాల ఆధారంగా అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 16: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలపై శుక్రవారం అసెంబ్లీ సమావేశాలలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు మాట్లాడుతూ ఎల్లారెడ్డిలో ప్రధానమైన సమస్యలు ఎన్నో ఉన్నాయన్నారు. అందులో భాగంగా స్థానిక ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో అనస్థిషియా (మత్తు) డాక్టర్ లేక గర్భిణులకు ఇతర ఆపరేషన్లు జరగక సామాన్య పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను సంప్రదిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. అంతేకాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా కట్టి ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. అదే విధంగా 22వ ప్యాకేజీ నిర్మాణ పనులు నిలిచిపోయాయని రైతులకు సాగు నీరు కూడా సరిగ్గా అందడం లేదని ఈ సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీలో కోరారు.

'మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు'

లింగంపేట, ఫిబ్రవరి 16 : మత్తు పదార్థలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని శ్రీసాయి కళాబృందం టీం లీడర్ సాయిలు యాదవ్ అన్నారు. ఆయన శుక్రవారం లింగంపేట మండలంలోని లింగంపేట, శెట్పల్లిసంగారెడ్డి గ్రామాలలో కామారెడ్డి జిల్లా ఏయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రాణాంతకమైన ఏయిడ్స్ వ్యాధి సోకకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. యువత సిగరెట్, గుట్కా, గంజాయి, మద్యం జోలికి వెళ్ల వద్దని చెప్పారు. మత్తుపదార్థాలకు అలవాటుపడి ప్రాణాలు పోగొట్టుకోవద్దని ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాజాత బృందం సభ్యులు శ్రీనివాస్ యాదవ్, సుజాత, రమేష్, నాగరాజులతో పాటు కళాకారులు ఉన్నారు.

కలెక్టరేట్ వద్ద ఏబీవీపీ నాయకుల నిరసన

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 16: కామారెడ్డి కలెక్టరేట్ వద్ద శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ చరణ్ మాట్లాడుతూ దోమకొండ మండలం సీతారాంపల్లిలో ఉన్నటువంటి కేజీబీవీ బాలికల హాస్టల్‌లో గత కొన్ని నెలలుగా విద్యార్థులకు సరైన భోజనం, తాగు నీరు అందించిన పరిస్థితులు లేవని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు డీఈవోకు విన్నవించినా ఎలాంటి చర్యలు లేవని తెలిపారు. వెంటనే కేజీబీవీలో చోటు చేసుకుంటున్న సంఘటనలపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని డీఈవోకు కోరినట్లు తెలిపారు. మూడు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీల బంద్‌కు పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖలీల్, రోహిత్, ప్రత్యూష, సంజయ్, వెంకి, నవీన్, అల్తాఫ్, చరిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధికారుల సలహాలు, సూచనలతో పంటలను సాగు చేయాలి

రామారెడ్డి, ఫిబ్రవరి 16: పంటలు సాగు చేసే రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలు సూచనలతో సాగు చేయాలని రామారెడ్డి మండల వ్యవసాయాధికారి హరీష్‌కుమార్ పేర్కొన్నారు. రామారెడ్డి మండల కేంద్రంతో పాటు కన్నాపూర్ తండా, పోసానిపేట్, ఇసన్నపల్లి గ్రామాల్లోని పంటలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ ఈ కేవైసీ పూర్తిచేసుకుని ప్రతిరైతు లబ్ధిపొందాలన్నారు. రైతులు ఏఈఓల ద్వారా పీఎం కిసాన్ ద్వారా నగదు పొందుతున్న ఈ కేవైసీ ఆధార్,మొబైల్ నంబర్ లింక్ చేసుకోవాలని పలు సలహాలు, సూచనలు పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి ఏఈవోలు రాకేష్,గాయత్రి, ప్రణీత, శ్రీనివాస్,రైతులు గోవింద్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, రాజు,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయానికి తరలివచ్చిన జాన్కంపేట్ గ్రామస్థులు

'వాగు సరిహద్దులు చూపాలి!'

ఆర్మూర్ రూరల్, ఫిబ్రవరి 16: వేల్పూర్ మండలం జాన్కంపేట్, పచ్చలనడ్కుడ గ్రామాల మధ్య వాగు సరిహద్దు సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జాన్కంపేట్ గ్రామస్థులు ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయానికి తరలివచ్చారు. ఆర్డీవో లేకపోవడంతో ఆర్డీవో వచ్చే వరకు వేచి ఉంటామని కార్యాలయం ఎదుట బైటాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు పచ్చలనడ్కుడ గ్రామాల మధ్య వాగు సరిహద్దు విషయమై గత కొన్నేళ్ల నుంచి వివాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ విషయమై వేల్పూర్ తహసీల్దార్‌కు విన్నవించామని వారు తెలిపారు. ఈ విషయమై అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ నిజామాబాద్ వారికి తెలపామన్నారు. ఇప్పటి వరకు అసిస్టెంట్ డైరెక్టర్ ఏలాంటి చర్య తీసుకోలేదని వారు పేర్కొన్నారు. వెంటనే తమ ఇరు గ్రామాల వాగు సరిహద్దులు చూపి సమస్యను పరిష్కరించి తమ మధ్య శాంతిభద్రతలు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

వైభవంగా 'గీత భక్తజన' వజ్రోత్సవాలు

ముప్కాల్, ఫిబ్రవరి 16: బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్ గ్రామంలో భగవత్ శ్రీ సత్యనంద మహర్షి గీతభక్తజన ఆశ్రమ వజ్రోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం సత్యనంద మహర్షి ఆశ్రమల పీఠాధిపతులు శ్రీ ఆచార్య శ్రీహరి తీర్థస్వామి ఓంకార జెండా కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. అనంతరం కమలనంద భారతిస్వామి జ్యోతిప్రజ్వాలన చేశారు. ఈ సందర్భంగా వజ్రోత్సవాల ప్రత్యేక చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశంలోని నలుమూలల నుంచి వచ్చిన మహత్ములు, పీఠాధిపతులు భక్తులనుద్దేశించి ప్రసంగించారు. శ్రీకృష్ణుడు బోధించిన భగవత్ గీత శ్లోకాలు, దాని భావలను భక్తులకు వివరించారు. నలుమూలల నుంచి వచ్చిన భక్తులు గీత బోధనాలను అలపించారు. వజ్రోత్సవాలు రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. అనంతర అన్నదానం నిర్వహించారు.

కమిషనర్‌ను కలిసిన వైస్ చైర్మన్

ఆర్మూర్ టౌన్ , ఫిబ్రవరి 16: ఇటీవల ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌ను శుక్రవారం వైస్‌చైర్మన్ షేక్‌మున్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కమిషనర్ రాజుకు పూలబోకేతో స్వాగతం పలికి ఆర్మూర్‌లో అవినీతి అంతం చేయాలని అభివృద్ధికి తోడ్పటునందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇంతియాజ్‌అలీ, నాయకులు ఫయాజ్, రహమన్, అతిక్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు విద్యుత్ ఉద్యోగుల మద్దతు

మెండోర, ఫిబ్రవరి16: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పోచంపాడ్ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఉద్యోగులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్, ఇంజనీర్స్ పిలుపు మేరకు పోచంపాడ్ జల విద్యుత్ కేంద్రం సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ చేపడుతున్న ధర్నాలకు మద్దతుగా భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాక్ నాయకులు రఫీక్, సతీష్, భరత్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

డొంకేశ్వర్ వైన్స్‌లో తనిఖీలు


డొంకేశ్వర్‌లో వైన్స్‌షాప్‌లో తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

డొంకేశ్వర్, ఫిబ్రవరి16: డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఎక్సైజ్ అధికారులు వైన్స్‌షాప్‌లో తనిఖీలు చేసి నిర్వాహకులను విచారించారు. మండల కేంద్రంలోని వైన్స్‌షాప్‌లో అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు జరపడంతో పాటు మద్యకల్తీ చేస్తున్నారన ఆరోపణలు రావడంతో ఎక్సైజ్ సీఐ దిలిప్, ఎస్సై మల్లేష్ డిల్యూషన్ పరీక్షలు చేశారు. మద్యాన్ని కల్తీ చేసి విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా రాత్రి 12 గంటల వరకు మద్యంషాపుల్లో మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మద్యం దుకాణాలో స్టాక్ రిజిస్టార్‌లను వారు పరిశీలించారు.

గ్రానైట్ క్వారీలపై దాడులు నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ అధికారులు

భీమ్‌గల్ రూరల్, ఫిబ్రవరి16: భీమ్‌గల్ మండలంలోని దేవన్‌పల్లి గ్రామంలోని జేబీఆర్, డిజైనర్ రాక్స్ గ్రానైట్ క్వారీల్లో శుక్రవారం టాస్క్‌ఫోర్స్ అధికారులు మెరుపుదాడులు నిర్వహించారు. ఎస్సై హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం గ్రానైట్ క్వారీలో అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు ఉపయోగించుతున్నారన్న సమాచారం మేరకు సీపీ ఆధ్వర్యంలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ మరియు భీమ్‌గల్ పోలీసులు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. భారీగా అనుమతులు లేకుండా ఎటువంటి పర్మిషన్ లేకుండా పేలుడు పదార్థాలను ఉపయోగిస్తునట్లు ఎస్సై హరిబాబు తెలిపారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

మోర్తాడ్, ఫిబ్రవరి16: మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.పెద్దన్న, కోఆర్డినేటర్ టి.రవీందర్ తెలిపారు. ఈనెల 29వ వరకు గడువు పొడిగించడం జరిగిందని, ఏలాంట రుసుము లేకుండా ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మారిచ 31వరకు రూ. 200అపరద రుసుముతో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని వారు తెలిపారు. మరిన్ని వివరాల కోసం కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

నవీపేట ఇన్‌చార్జి ఎంఈవోగా గణేష్ రావు

నవీపేట,ఫిబ్రవరి16: నవీపేట ఇన్‌చార్జి ఎంఈవోగా రెంజల్ ఎంఈవోగా పని చేస్తున్న గణేష్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం నవీపేట ఇన్‌చార్జి ఎంఈవోగా వ్యవహరిస్తున్న ఎడపల్లి ఎంఈవో రామారావుకు అదనపు పని భారం పెరగడంతో నవీపేట ఇన్‌చార్జి ఎంఈవోగా గణేష్ రావుకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మండల విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

ఏర్గట్ల ఎంపీడీవోగా వెంకటేశ్వర్లు

ఏర్గట్ల,ఫిబ్రవరి 16:మండల కేంద్రంలోని ఎంపిడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపిడీవోగా ఎమ్ వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. గతం లో నిర్మల్ జిల్లా కడెం ఎంపిడీవోగా విధులు నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన ఎంపిడీవోను ఎంపివో శివచరణ్, సిబ్బంది శాలువాతో సన్మా నించారు.

ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

భీమ్‌గల్ రూరల్, ఫిబ్రవరి16: భీమ్‌గల్ మండలంలోని బడాభీమ్‌గల్, పెద్దమ్మకాడి తాండ, సికింద్రాపూర్, గోన్‌గొప్పుల గ్రామాలలో శుక్రవారం ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్ సందర్శించారు. గ్రామ పంచాయితీలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, తాగునీటి కొరత లేకుండా చూడాలని గ్రామ పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. హరితహారం నర్సరీలను పరిశలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ గంగమోహన్, ఏపిఓ నర్సయ్య, పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

భీమ్‌గల్ రూరల్, ఫిబ్రవరి16: దేశవ్యాప్తంగా ఒక రోజు సమ్మెలో భాగంగా భీమ్‌గల్ మండలంలోని అన్ని గ్రామపంచాయితీల కారోబార్‌లు, ఎలక్ట్రిషిన్‌లు,వాటర్‌మెన్‌లు, అటెండర్,ఆధ్వర్యంలో ఐఫ్‌టీయూ ఆధ్వర్యం లో సమ్మె నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఫ్‌టియూ రాష్ట్రఅధ్యక్షుడు ఖాజమోహినోద్దీన్, బాలయ్య, గుర్రపు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఫత్తేనగర్‌లో ఇద్దరి విద్యార్థినులకు అస్వస్థత

నవీపేట,ఫిబ్రవరి16: మండలంలోని ఫత్తేనగర్ పంచాయతీ పరిధిలోని ఫస్ట్ ఫ్లాట్ శివారులో ఉన్న మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు శుక్రవారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు మధ్యాహ్న సమయంలో స్వల్ప అస్వస్థతకు గురి కాగా వెంటనే వారిని మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియా నాజంను వివరణ కోరగా పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు స్వల్పఅస్వస్థతకు గురయ్యారని వీరిలో ఒకరికి జ్వరం రాగా మరొకరు నిస్సత్తువతో బాధపడడంతో వారిని మండల కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించిసాయంత్రం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు.

గృహజ్యోతి పథకానికి అర్హులు లింక్ చేసుకోవాలి

నందిపేట, ఫిబ్రవరి16: రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా గృహజ్యోతి పథకానికి అర్హులైనటువంటి వారు స్థానిక గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ట్రాన్స్‌కో సిబ్బంది వద్ద ప్రజాపాలన నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, సర్వీస్ నెంబరు, మొబైల్ నెంబరు లింకు చేసుకోవాలని నందిపేట ట్రాన్స్‌కో ఏడీఈ ఎం.అశోక్ తెలిపారు. 200 యూనిట్లు లోపు కరెంట్‌బిల్లు వచ్చే వారు మాత్రమే లింక్ చేసుకోవాలని, ఇప్పటి వరకు చేసుకున్నవారు అవసరం లేదని ఏడీఈ ఎం.అశోక్ చెప్పారు.

'కేంద్రంలో బీజేపీ మరోమారు అధికారంలోకి రావడం ఖాయం'

కోటగిరి,ఫిబ్రవరి16: కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు పైడి ఎల్లారెడ్డి అన్నారు. కోటగిరి మండల కేంద్రంలో హనుమాన్ ఆలయం వద్ద వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రధాని మోడీ ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. బీజేపీ అధిష్టానం టికెట్ ఎవరికి ఇచ్చిన బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేసి బీజేపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు నవీన్, జగదీష్, శ్యామ్, శివ, శంకర్, శివ, సాయిలు, అశోక్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మత్తులో వ్యక్తిపై కత్తితో దాడి

● పరిస్థితి విషమం ● ఆసుపత్రికి తరలింపు

ఖిల్లా, ఫిబ్రవరి 16: నగరంలోని నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల ఎల్లమ్మగుట్ట కమాన్ వద్ద వ్యక్తిపై కత్తితో దాడి చేసిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. కమాన్ ప్రాంతంలో నివాసం ఉండే గౌస్‌పాషా (40) అలియాస్ బాబా అనే వ్యక్తిపై గంజాయి మత్తులో ఉన్న మరో యువకుడు దాడి చేసినట్లు స్థానికుల ద్వారా తెలిసింది. దాడి చేసిన వ్యక్తి తన తల్లికి పింఛన్ రావడం లేదని నగరంలో జరిగిన కాంగ్రెస్ ర్యాలీలో హల్‌చల్ చేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ దాడిపై నాల్గవ టౌన్ ఎస్సై సంజీవ్ విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. దాడికి గల కారణాలపై విచారణ జరుపుతున్నారు. దాడిలో తీవ్ర గాయాలపాలైన వ్యక్తి ప్రస్తుతం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన పరిస్థితి విషమంగా ఉంది.

గ్రామ పంచాయతీల్లో మొక్కలు నాటేలా ప్రణాళికలు

● 2.70 లక్షలు మొక్కలు నాటేలా డీఆర్డీవో కార్యాచరణ ● మొక్కల పెంపకంలో నిమగ్నమవుతున్న అధికారులు ● ఒక్కో నర్సరీలో 16 రకాల మొక్కల పెంపకం


పల్లికొండ గ్రామంలో నర్సరీల్లో మొక్కలు


పిప్రి గ్రామంలో హరితహారం నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో సంతోష్ కుమార్, ఏపీవో నర్సయ్య

భీమ్‌గల్ రూరల్, ఫిబ్రవరి16: గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ డీఆర్డీవో ఆధ్వర్యంలో ఏటా వర్షాకాలంలో మొక్కలు నాటుతున్నారు. ఇందులో భాగంగా 2024-25 కి సంబంధించిన హరితలక్ష్యాన్ని ఆశాఖ ఖరారు చేసింది. ఈ ఏడాదిగాను మండలంలోని గ్రామ పంచాయతీల వ్యాప్తంగా మొక్కలు నాటేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఇందుకు అవసరమైన మొక్కలు సరఫరా చేసేందుకు వీలుగా జాతీయ గ్రామీణ ఉపాధీహామీ పథకం ద్వారా ప్రతీ గ్రామంలో నర్సరీలను సిద్ధం చేస్తున్నారు. విత్తనాలను నాటేందుకు వీలుగా బ్యాగుల్లో మట్టిని నింపే పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.జూన్ నాటికి మొక్కలను అందజేసేలా పనులు చేపడుతున్నారు. ప్రతీ జీపీ పరిధిలో 10వేలమొక్కలను నాటేలా అధికారులు ప్రణాళికలు చేపడుతున్నారు.

● సిద్దమవుతున్న నర్సరీలు

జిల్లాలో నిర్ధేశిత లక్ష్యానికి అనుగుణంగా మొక్కలను సరఫరా చేసేందుకు ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో ఒక్కో నర్సరీని ఏర్పాటు చేశారు. ఒక్కో నర్సరీలో 16 రకాల మొక్కలను పెంచుతున్నారు. పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మొక్కల పెంపకాన్ని చేపడుతున్నారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లోని నర్సరీలో నల్ల మట్టిని తీసుకరావడంతో పాటు మట్టిని సంచుల్లో నింపే ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. నర్సరీల బాధ్యత మండల ఎంపిడిఓ, ఉపాధీహామీ ఏపీవో పర్యవేక్షిస్తుంటారు. ఒక్కో నర్సరీకి ఇద్దరేసి చొప్పున వనసేవకులను నియమించి పర్యవేక్షణ కొనసాగిస్తుంటారు. మొక్కలకు నీళ్లు పట్టడం, చనిపోయిన మొక్కల స్థానంలో వేరే మొక్కలను నాటడం, కలుపు మొక్కలను తీయడం వంటి పనులు చేస్తుంటారు. మార్చ్ రెండో వారం నుంచి ఎండల తీవ్రత పెరుగుతుండంతో మొక్కలను రక్షించడానికి చలువ పందిళ్లను ఏర్పాటు చేయనున్నారు. హారిత హారం లో భాగంగా వేప,చింత,మర్రి, రావి, చింత వృక్షాలతో పాటు గులాబీ, మల్లె, మందార, చామంతి, జామ, సీతాఫలం, అల్లనేరేడు, వంటి పండ్ల, పూల మొక్కలను అందించేలా ప్రణాళిక సిద్దం చేశారు. .

● గతేడాదితో పోల్చితే తగ్గిన లక్ష్యం

ఈ ఏడాదికి గాను గ్రామ పంచాయితీల్లో 2.70 లక్షల మొక్కలు నాటాలని డీఆర్డీవో లక్ష్యంగా నిర్ణయించారు. అయితే గతేడాది3.24 లక్షల తో పోల్చితే హరిత లక్ష్యాన్ని భారీగా తగ్గించారు. గతంలో ఒక్కో గ్రామ పంచాయతీ పరిధిలో 12 వేల మొక్కలను నాటాలనే టార్గెట్ గా నిర్ణయించారు. ప్రస్తుత సంవత్సరం ఒక్కో గ్రామ పంచాయతీ పరిధిలో 10 వేల మొక్కల నాటాలని నిర్ణయించారు. నర్సరీలకు జాతీయ ఉపాధీహామీ పథకం కింద నిధులు చెల్లించనున్నారు. నిర్ధేశిత లక్ష్యానికి అనుగుణంగా రానున్న జూన్, జూలై మాసాల్లో మొక్కలు నాటనున్నారు.

నర్సరీలు సిద్ధమవుతున్నాయి



ఏటా వర్షాకాలంలో చేపట్టే హారితహారంలో భాగంగా ఈ ఏడాది మండలంలోని 27 గ్రామ పంచాయితీల పరిధిలో 2.70 లక్షల మొక్కలు నటడానికి ప్రణాళికలు చేపడుతున్నాము. ఇప్పటికే బ్యాగుల్లో మట్టి నింపే పనులు పూర్తి అయ్యాయి. నర్సరీల పర్యవేక్షణ చేస్తూ, మొక్కల పెరుగుదలకు కావాల్సిన చర్యలు చేపడుతున్నాము.

- సంతోష్ కుమార్,ఎంపీడీవో

16 రకాల మొక్కలను పెంచుతున్నాం



జాతీయ గ్రామీణ ఉపాధీహామీ పథకం కింద హరితహరం నర్సరీలను పెంచుతున్నాము. ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో ఒక్కో నర్సరీలో 10 వేల మొక్కలను పెంచుతున్నాము. మొక్కలను ఎండ బారినుండి కాపాడుకోవడానికి వచ్చే నెల నుంచి నెట్‌షెడ్ లను ఏర్పాటు చేస్తాము. మొక్కల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చూసుకుంటున్నాము.

- ఉపాధి హామీ ఏపీవో నర్సయ్య

కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తోంది

● ప్రభుత్వరంగ సమస్యలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రప్రభుత్వం
● మోసపూరిత వాగ్దానాలతో కేంద్రం దేశ ప్రజలను మోసం చేస్తోంది
● జిల్లాలోని ప్రజా సంఘాల నాయకుల ఆగ్రహం


ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బోధన్ రూరల్, ఫిబ్రవరి 16: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై శుక్రవారం బోధన్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు బోధన్ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. మోసపూరిత వాగ్దానాలతో కేంద్రం దేశ ప్రజలను మోసం చేస్తోందని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు, మతతత్వ ధోరణులకు నిరసనగా ఐఎఫ్ టీయూ, సీఐటీయూ, సీపీఐ, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య వేదికల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి పదిసంవత్సరాలు పూర్తయినా రైతులు, కార్మికుల సమస్యలు పరిష్కరించలేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పరచడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల అనేక పరిశ్రమలు మూతబడి కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. కార్మికుల సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల బ్యాంకు రుణాలను కేంద్రం మాఫీ చేసిందని ఆరోపించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, ప్రైవేట్ కంపెనీలకు అనుకూలంగా మార్చారని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్మిక, ప్రజా రైతాంగ వ్యతిరేక విధానాలను మానుకోకపోతే బీఆర్ఎస్‌కు పట్టిన గతే కేంద్ర ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మల్లేష్, శంకర్‌గౌడ్, వరదయ్య, ఏశాల గంగాధర్, పి.సుధాకర్, పోశెట్టి, నాగమణి, పడాల శంకర్, సీతారామ్, బిపాషా బేగం, సాగర్‌లతో కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థాలను విక్రయించి కార్మికుల ఉపాధిని దెబ్బతిస్తోందని ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ నాయకులు విమర్శించారు. శుక్రవారం ఆర్మూర్ పట్టణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నరేంద్రమోదీ ప్రభుత్వ కార్పోరేట్ మత విధానాలను నిరసిస్తూ ఎస్‌కెఎం కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధానకార్యదర్శి దాసు, సీఐటీయు నాయకులు చంద్రకళ, ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు ముత్తెన్న, బీడీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సూర్యశివాజీలు మాట్లాడుతూ పదేళ్ల క్రితం బీజేపీ అధికారం చేపట్టి అనాడు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతంగం, కార్మిక వర్గం ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ప్రజాసంపాదనకు కార్పోరేట్ కంపెనీలకు కట్టబెడుతుందని విమర్శించారు. ప్రతీఏటా రెండు కోట్ల సర్కారు కొలువుల హామీ అమలు కాలేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక నాలుగు లెబర్ కోడ్‌లను సర్కారు తెచ్చిందని మండిపడ్డారు. పీఎఫ్, ఈఎస్ ఎఐ వెల్ఫేర్ బోర్డులను కేంద్ర ప్రభుత్వం నీర్వీర్యం చేస్తుందని అన్నారు. 12గంటల పని విధానం అమలుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. రైతు వ్యతిరేక నల్లాచట్టాలను రద్దు చేయాలని, రైతులు చేస్తున్న ఆందోళనను అణిచివేతకు కుట్ర చేయడం దుర్మార్గమన్నారు.ఈకార్యక్రమంలో సుధాకర్, భూమన్న పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: రైతులు పండించిన పంటలకు ఎంఎస్‌పీ గిట్టు బాటు ధరనిర్ణాయించే బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్త గ్రామీణ బందు పిలుపులో భాగంగా మెంట్రాజ్‌పల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో భారీగా వాహనాలు రహదారికి రెండువైపులా నిలిచిపోయాయి. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సాయిరెడ్డి, సహాయ కార్యదర్శి దేవ స్వామి, క్రిష్ణ గౌడ్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయినాథ్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ , ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

● జీపీ కార్మికులకు నెలకు 26వేల వేతనం చెల్లించాలి

నవీపేట: గ్రామ పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న తమకు నెలకు 26వేల వేతనం చెల్లించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వారు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగనాథ్‌కు వినతిపత్రం సమర్పించారు. నెలకు 26వేల వేతనం చెల్లించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాయక్‌వాడి శ్రీనివాస్, ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవేందర్ సింగ్, ఆంజనేయులు, రాజు, పోసాని తదితరులున్నారు.

కోటగిరి: కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సీపీఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం కోటగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ మాట్లాడుతూ 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు 10వేల వేతనం, సివిల్ సప్లై హమాలీలకు క్వింటాకు రూ.36, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లానాయకులు గంగాధర్, భూమయ్య, ఇమ్రాన్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మె కు మద్దతుగా ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆందోళన

డిచ్‌పల్లి: డిమాండ్లు పరిష్కరించాలని దేశ వ్యాప్తంగా శుక్రూరం సమ్మె చేసిన కార్మికుల కు మద్దతు గా తెలంగాణ యూనివర్సిటీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది వర్సిటీలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఔట్ సోర్సింగ్ సెక్రెటరి బీకోజీ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల గా పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఉద్యోగులందరిని రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది నరేశ్, మధులిక, రవీందర్ నాయక్, సురేశ్, సుధీర్, బబ్లూ, పాల్గొన్నారు.

● కార్మిక వర్గం సిద్ధం కావాలి

పెద్దబజార్: మోదీని ఇంటికి పంపించడానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని కార్మిక సంఘాల ఐక్య కమిటీ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియం ఆవరణలో సభ నిర్వహించిన అనంతరం అక్కడి నుండి బస్టాండ్, రైల్వేస్టేషన్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని అన్నారు. ప్రభుత్వరంగ సమస్యలను నిర్వీర్యం చేసి అంబాని, ఆదాని లాంటి కార్పోరేట్ పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్నారని అన్నారు. కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం చెల్లించడం లేదని స్కీమ్ వర్కర్లను అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టం అమలు చేయాలని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి అందరిని రెగ్యూలర్ చేయాలన్నారు. పోస్టల్ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు వీఎస్ బోస్, రమ, వి.ప్రభాకర్,ఆకుల పాపయ్య, నూర్జహాన్, వనమాల కృష్ణ, కంజర భూమయ్య, రమేష్‌బాబు, దేవేందర్, అనిల్, కవిత, దండి వెంకట్ తదితరులు ఉన్నారు.

కష్టపడ్డ వారికి కాంగ్రెస్‌లో గుర్తింపు

● ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్


డిచ్‌పల్లిలో ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 16: కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తప్పకుండా పార్టీ గుర్తింస్తోందని అందుకు తానే ఒక ఉదాహరణ అని ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా శుక్రవారం జిల్లాకు వచ్చిన ఆయనకు డిచ్‌పల్లిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. భారీ గజమాలతో కార్యకర్తలు నాయకులు సన్మానించారు. అనంతరం ముల్లంగి గ్రామంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కాటిపల్లి నగేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్థులు పెద్ద ఎత్తున్న మహేశ్ కుమార్ గౌడ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. పదవుల కోసం కాంగ్రెస్‌లో పనిచేయొద్దని , పార్టీకోసం, ప్రజల కోసం పనిచేస్తేనే తప్పక గుర్తింపు లభిస్తోందని ఆయన అన్నారు. కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు తాను ఎల్లపుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో టపాసులు పేల్చి బానసంచ పేల్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు కూరపాటి గంగాధర్, వాసుబాబు, వెంకటేశ్, పోలసాని శ్రీనివాస్, డా.షాదుల్ల, ధర్మగౌడ్, శాంసన్, అంబర్ సింగ్, ముల్లంగి నర్సయ్య, శ్రీనివాస్ గౌడ్, లస్మయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ఖిల్లా: మాజీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్, టీపీసీసీ కార్యదర్శి మహ్మద్ మాజీద్ ఖాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించారు. శుక్రవారం నగరానికి ర్యాలీగా విచ్చేసిన ఆయనకు ఆజామ్ రోడ్ వద్ద పుష్పగుచ్చం అందజేసి శాలువ కప్పి సన్మానించారు. ర్యాలీలో వెళ్తున్న మహేష్‌కుమార్‌గౌడ్ సీనియర్ సిటీజన్‌లను చూసి ర్యాలీ నుంచి వారి వద్దకు వెళ్లారు. సన్మానించిన వారిలో అఫ్జల్ ఉద్దీన్, మహ్మద్ జాఫర్, వాజిద్, సయిూద్, తదితరులు ఉన్నారు.

ఇందల్వాయి: ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొదటి సారి నిజామాబాద్‌కు విచ్చేస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్‌కు కాంగ్రెస్ నాయకులు ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా చంద్రయాన్‌పల్లి వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించినట్లు గౌడ సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి, వెంకట్‌రెడ్డి, సుధాకర్, చింతలకిషన్, రాజేందర్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నందిపేట, ఫిబ్రవరి16 నిజామాబాద్‌లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీని నందిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నందిపేటలోని విద్యారంగ సమస్యల గురించి ఆయనకు విన్నవించారు. మండల కేంద్రంలో బస్ డీపో నిర్మించాలని లేని పక్షంలో దానిని క్రీడా మైదానంగా మార్చి యువతకు అప్పగించాలని షబ్బీర్ అలీని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఆర్మూర్ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, నాయకులు ఎడ్డిగారి నిఖిల్, పిరాజీ నాగరాజు తధితరులు ఉన్నారు.


నిజామాబాద్‌లో షబ్బీర్ అలీని కలిసిన నందిపేట కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ ఏసీపీగా రాజా వెంకట్‌రెడ్డి


ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన రాజావెంకట్‌రెడ్డి

ఖిల్లా, ఫిబ్రవరి 16: నిజామాబాద్ ఏసీపీగా రాజా వెంకట్‌రెడ్డి శుక్ర వారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్.కిరణ్ కుమార్ ఇటీవలే హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో హైదరాబాద్ సిటీ నుంచి రాజా వెంకట్ రెడ్డి బదిలీపై వచ్చారు.ఈసందర్భంగా బాధ్యతలు స్వీకరంచిన ఏసీపీకి డివిజన్‌లోని సీఐలు, ఎస్ఐలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వర్ని తహసీల్దార్‌గా మోతీసింగ్ బాధ్యతలు

వర్ని,ఫిబ్రవరి16: వర్ని మండల రెవెన్యూ తహసీల్దార్‌గా శుక్రవారం మోతిసింగ్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పని చేసిన నారాయణ బదిలీపై వెళ్లారు. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అక్రమాలపై, రైతులు, ప్రజలు సమస్యలపై నేరుగా ఫిర్యాదు చేయాలని కోరారు. నూతన తహసీల్దార్‌కు రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికారు.

నాసిరకం పనులతో మూన్నాళ్లకే పగుళ్లు

మోస్రా,ఫిబ్రవరి16: మోస్రా మండల కేంద్రంలోని రామాలయం వెనుక నుండి సంత వరకు, నూతన ఎస్సీ, మాల కమ్యూనిటీ హాల్ వరకు నూతనంగా వేసిన సీసీ రోడ్డు మున్నాళ్లకే పగుళ్లు చూపుతోంది.రోడ్డు వేసి సంవత్సరం కూడా కాకముందే పగుళ్లు వచ్చాయి.ఈ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ సైడ్‌లకు మొరం సైతం వేయడం మరిచారు. నాసిరకం పనుల వల్ల పగుళ్లు ఏర్పడుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు.


బీటలు వారిన సీసీ రోడ్డు ఇదే..

ఆటో కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

● తెలంగాణ ఆటో మోటార్స్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు



ర్యాలీగా వెళ్తున్న ఆటో డ్రైవర్లు

పెద్దబజార్, ఫిబ్రవరి 16: 50 సంవత్సరాలు పైబడిన ఆటో కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ ఆటో మోటార్స్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆటో బంద్ నిర్వహించి సంపూర్ణమద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఫ్రీబస్ పథకం వల్ల ప్రాణాలు కోల్పోయిన ఆటో కార్మికులందరికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వారి కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా తక్షణమే ఇవ్వాలన్నారు. ఫ్రీబస్ పథకం వల్ల నష్టపోతున్న ఆటో కార్మికులందరికి నెలకు రూ.15వేల జీవనభృతి ఇవ్వాలన్నారు. ఇఎస్ఐతో కూడిన ఆటో సంక్షేమ బోర్డ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. హిట్రన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని 2019 జీవోనెంబర్ మోటార్ వెహికిల్ యాక్ట్ 714ను రద్దు చేయాలన్నారు.కార్యక్రమంలో ఆటోయూనియన్ కార్మికులుఉన్నారు.

మాక్లూర్:మానిక్‌భండార్‌లో 63వ జాతీయరహదారిపై శుక్రవారం ఆటో యూనియన్‌లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం కల్పించడంతో ఆటో నడిపే వారి బతుకులు బజారున పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆటో యూనియన్ సభ్యులు,పాల్గొన్నారు.

● సమ్మెలో ఆటో డ్రైవర్ల వాగ్వాదం

డిచ్‌పల్లి: దేశవ్యాప్త కార్మికులసమ్మె చేస్తున్న కొందరు ఆటో డ్రైవర్లు తమ ఆటోలను నడపడంపై ఆటో యూనియన్ ప్రతినిధులు, డ్రైవర్లకు వాగ్వాదం జరిగాయి.కార్మికుల సమస్యల పట్ల కార్మికుల సమ్మెకు మద్దతు తెలపాలని యూనియన్ నాయకులు కోరారు.

కార్యకర్తలు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవొద్దు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 16:కార్యకర్తలు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని అన్ని విధాలుగా అందరికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త అన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం కార్పొరేటర్లు, నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఉద్యమం నుంచి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నామని పార్టీ కూడా ఉద్యమం నుంచే మొదలైందని ఆయన అన్నారు. రాష్ట్రం సాధించి రెండు దఫాలు అధికారంలో ఉన్నామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలోనే నెంబర్ వన్‌గా పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తీర్చిదిద్దారని అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న అధికార పక్షం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు పోరాడాలని ఆయన అన్నారు. ఎవరు దిగులు చెందవద్దని ప్రజలు పార్టీ వెంటే ఉన్నారని అన్నారు. కార్యకర్తలకు ఏ అవసరం వచ్చిన పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేతలు అలీమ్, ప్రభాకర్ రెడ్డి, దండు శేఖర్‌తో పాటు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

● నేడు పార్టీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను నేడు నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త తెలిపారు. నగరానికి చెందిన పార్టీ కార్యకర్తలు, నేతలు హాజరుకావాలని ఆయన కోరారు.

నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని ప్రభుత్వమే పునఃరుద్ధరించాలి



నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ గేట్ ఎదుట మాట్లాడుతున్న దృశ్యం

బోధన్ రూరల్, ఫిబ్రవరి 16 : ఆసియా ఖండంలోనే ప్రఖ్యాతి గాంచిన నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించి నడిపించాలని నిజాంషుగర్స్ మజ్దూర్ సభ జూనియన్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లో గల నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ గేట్ ఎదుట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీ కార్మికు లను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గుర్తించి విలీనం చేసుకున్నదో, ప్రస్తుతం రోల్ ఉన్న నిజాంషుగర్స్ కార్మికులను కూడా ఆ విధంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పేర్కొన్నారు. లే ఆఫ్ నాటి నుంచి కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కార్మిక కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పైవిషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మికులు రవిశంకర్‌గౌడ్, బాలకృష్ణ, శ్రీనివాస్, స్వామి, రహమాత్ అలీ, కార్మికులు తదితరులు ఉన్నారు.

చక్రేశ్వర ఆలయంలో రథసప్తమి వేడుకలు



గజవాహనంలో దర్శనమిచ్చిన స్వామి

ఖిల్లా, ఫిబ్రవరి 16: నగరంలోని చక్రేశ్వర ఆలయంలో రథసప్తమి వేడుకల సందర్భంగా శ్రీబూనీల సహిత లక్ష్మి వేంకటేశ్వరస్వామి సప్త వాహనం సేవలు శుక్రవారం నిర్వహించారు. ఈ సేవలో స్వామి సప్త వాహనాల్లో కన్పించారు. సూర్యప్రభ, శేషప్రభ, హన్మంత, గజవాహన, అష్టవాహన, అన్నప్రసాదం, గరుడ వాహనలో కన్పించారు. భక్తులను కనువిందు చేశారు. రథసప్తమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

రెంజల్: మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో శుక్రవారం రథ సప్తమి వేడుకలు వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం రథ సప్తమి సందర్భంగా వెంకటేశ్వర ఆలయంలో గ్రామస్థులు కలిసికట్టుగా ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకటేశ్వర కల్యాణాన్ని నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో మహిళలు మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ ఉప సర్పంచ్ జలయ్య, వీడీసీ చైర్మన్ నాగరాజు, గ్రామస్థులు కాశం సాయిలు, మోహన్, శంకర్, బోర్గం గంగాధర్, నవీన్, ప్రభాకర్, కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: రథసప్తమి పర్వదినం పురస్కరించుకొని ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్సవ మూర్తులకు అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, దేవతహవనం, హోమం నిర్వహించారు. భాజభజంత్రిలతో శ్రీదేవి, భూదేవి సమేతంగా ముత్యాల తలంబ్రాలతో వెంకన్న కల్యాణ మహోత్సవం వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఆలయంలో స్వామి వారి నాగవెళ్ళి, చక్రస్నానం, పూర్ణహుతి, బలిహరణం, తీర్థప్రసాద వితరణ నిర్వహించనునానరు. ఈ కార్యక్రమంలో సొసైటీచైర్మన్ జక్క రాజేశ్వర్, గంగాధర్, నర్సయ్య, ఆయా గ్రామాల భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: రథసప్తని పురస్కరించుకొని మండలంలోని హసాకొత్తూర్ జగదంబాదేవి (శుక్రవారందేవి) ఆలయంలో శుక్రవారం యజ్ఞం, కుంకుమార్చనఅన్నప్రసాదవితరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయఅర్చకులు వెంకటరమణచారి ఆధ్వర్యంలో నిర్వహించిన రథసప్తమి వేడుకల ప్రత్యేక పూజల్లో గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొమ్ముల రంజిత్, కార్యదర్శి కుందారం శ్రావన్, ఉపాధ్యక్షుడు రాజుల చిన్న బాబయ్య, కోశాధికారి రాదారపు నర్సయ్య, రైటర్ పెద్ది ధన్‌రాజ్, కొమ్మె అంజి కమిటి సభ్యులు గ్రామస్థులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతీ పౌరుడు న్యాయ విజ్ఞానవంతుడు కావాలి

● జిల్లా న్యాయసేవాసంస్థ కార్యదర్శి పద్మావతి



న్యాయాధికారి పద్మావతిని సన్మానిస్తున్న గిరిజనులు

నిజామాబాద్ లీగల్, ఫిబ్రవరి 16: చట్టబద్ధమైన జీవనం మార్గదర్శనమని, ప్రతిపౌరుడు న్యాయ చట్టాలపై విజ్ఞానవంతుడు కావాలన్నదే న్యాయసేవా సంస్థ లక్ష్యమని జిల్లా న్యాయసేవా సంస్థ కార్య దర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి పద్మావతి అన్నారు. శుక్రవారం మోపాల్ మండలం మంచిప్ప గ్రామంలో రైతువేదికలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె గ్రామీణ, గిరిజనులనుద్దేశించి ప్రసంగించారు. ప్రజల కోసం రూపొందించే న్యాయ చట్టాలను అనుసరించి చట్టబద్ధమైన జీవన విధానం కొనసాగించాలన్నదే న్యాయసేవా సంస్థ లక్ష్యమని ఆమె తెలిపారు.అదే విధంగా అడవులను, గుట్టలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు గిరిజనులదే ఎక్కువ బాధ్యత అన్నారు. వాటిని రక్షించాలని, అటవీ ప్రకృతి ప్రాణవాయువుకి మంచి ముఖ్య ఆధారమని పేర్కొన్నారు. అటవీ, రెవెన్యూ భూములు పోడుభూముల మధ్యవిభజన రేఖ ఉన్నదని, దానిని ఉల్లంఘించరాదన్నారు. అదేవిధంగా న్యాయవిజ్ఞాన సదస్సుపై రైతు లకు అవగాహన కల్పిస్తూ వ్యవసాయం పట్లకూడా కల్తీ విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడంలో రైతులు ఏవిధంగా నష్టపోతున్నారో అన్న విషయంలో కూడా పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో బార్‌అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆశనారా యణ, చీఫ్ లీగల్‌హెడ్ కౌన్సిల్ రాజ్‌కుమార్ సుబేదార్, నాయ్యవాది నర్ర రామారావు, మంచిప్ప రేంజ్ అటవీ శాఖ అధికారి రవిమోహన్ భట్, మోపాల్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: ప్రజలకు న్యాయ హక్కులపై అవగాహన కల్పించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా న్యాయసేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మంచిప్ప గ్రామంలో న్యాయ హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సివిల్ న్యాయాధికారి పద్మావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయ సంబంధపరమైన విషయాలపైన ప్రతీ ఒక్కరు అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డబ్బులుఇచ్చి తీసుకునే విషయంలో ప్రామిసరీ నోట్‌పై రాయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మూడు సంవత్సరాల కాలం పాటు ఈ ప్రామిసరీ నోట్ చెల్లుబాటు అవుతోందని తెలిపారు.అదేవిధంగా రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూడటం జరుగుతుందన్నారు. ఆర్థి కంగా వెనుకబడిన వర్గాల వారికి న్యాయం పొందేందుకు అవసరమైన లాయర్లను పెట్టుకొని తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. ఎప్పుడైనా ఎవరైనా బాధితుడు పోలీస్‌కేసు పెట్టినప్పుడు కేసుఫైల్ చేయని పక్షంలో ప్రైవేటు కేసు కూడా పెట్టుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకునే కేసుల్లో సత్వరన్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్‌లు రవీందర్, సుబేదార్, రామారావు, ఆశన్న, నారాయణ, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ రవిమోహన్‌భట్, మోపాల్ ఎస్సై గంగాధర్, గ్రామ వీడీసీ అధ్యక్షులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

శాసనసభలో నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి



శాసనసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి16: ఆర్మూర్ ఎమ్మెల్యే పైడిరాకేష్‌రెడ్డి శుక్ర వారం శాసనసభలో ఆర్మూర్ నియోజకవర్గ సమస్యలపై తనగళం వినిపించారు. పట్టణంలోని కళాశాలలు, గురుకుల పాఠశా లలు, వసతిగృ హాలలో సుమారు రెండు వేల మంది పేదవిద్యార్థినులు ఉంటున్నారని అద్దె భవనాలు కావడంతో కనీస వసతులు కరువై సమస్యలు ఎక్కువ కావడంతో ఇబ్బందులుపడుతున్నారన్నారు.గురుకులా లకు రూ.100కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించిందని, తమ నియోజ కవర్గానికి కూడా నిధులు మంజూరు చేస్తే విద్యార్థినుల ఇబ్బందులు దూరం చేసినవార మవుతారన్నారు. ఆర్మూర్‌లో వంద పడకల ఆసుపత్రి ఉన్నప్పటికీ అన్ని సమస్యలే ఉన్నాయని, సరిపడ వైద్యులు, సిబ్బంది, ఇతర అధునాతన పరికరాలు, అంబులెన్స్ లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే పేదలకు సరైన వైద్యం అందలేకపోతుందన్నారు. ఈ విషయమై ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి విన్నవించామని, ఖాళీలు భర్తీ చేసి అంబులెన్స్ ఏర్పాటు చేయాలని కోరారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు రూ.40వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని ప్రభుత్వం చెబుతుందని సంతోషకరమన్నారు. వచ్చే పరిశ్రమలను తమ నియోజకవర్గంలోని లక్కంపల్లిలోని సెజ్‌లో ఏర్పాటు చేసే విధంగా చొరవ చూపాలన్నారు. పరిశ్రమలను హైదరాబాద్ చుట్టూ కాకుండా పాత జిల్లాలలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటే ఇక్కడి యువతకుఉపాధిలభిస్తోందని అన్నారు. యువతకు ఉపాధి లేకపోవడంతో గంజాయి మత్తుకు బానిసలవుతున్నారని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్మూర్ బస్టాండ్‌ను ఆధునీకరించి అన్ని వసతులతో కూడిన నూతన బస్టాండ్‌ను నిర్మించాలని, షాపింగ్‌మాల్‌కు వచ్చే ఆదాయంతో ఈఎంఐలు చెల్లించవచ్చని ఎమ్మెల్యే సూచించారు. అదే విధంగా తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తమకు ప్రొటోకాల్ పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తమకు సముచిత గౌరవం లభించేలా చూడాలన్నారు.నియోజకవర్గంలోని 40 గ్రామాలలో గ్రామపంచాయతీలకు భవనాలు నిర్మించాల్సి ఉందని, నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామాలలోని పాఠశాలల్లో సమస్యలు అనేకం ఉన్నాయని, మన ఊరు మన బడి కార్యక్రమంలో పనులు చేపట్టిన బిల్లులు రాకపోవడంతో పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని, నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించాలని ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి కోరారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన గంగోత్రి

మెండోర, ఫిబ్రవరి16: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గంగోత్రి 52వ రాష్ట్రస్థాయి సీనియర్ హ్యాండ్‌బాల్ ఉమెన్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, వ్యాయమా ఉపాధ్యాయులు పింజ సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా నేటి నుంచి 19వ తేదీ వరకు కరీంనగర్‌లో జరిగే 52వ తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో నిజామాబాద్ జిల్లా సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ జట్టు తరఫున గంగోత్రి పాల్గొంటారని తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ నారాయణ

ఇందల్వాయి, ఫిబ్రవరి 16: వ్యాపారులు, వాహనదారులు ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ సూచించారు. ఇందల్వాయి మండల కేంద్రంలోని టోల్‌ప్లాజాలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై వ్యాపారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. 44వ జాతీయ రహదారి పక్కన చంద్రయాన్‌పల్లి నుంచి బాల్కొండ వరకు గల వ్యాపార సముదాయాలు గల యజమానులను పిలిపించి వారికి అవగాహన కల్పించారు. రోడ్డు పక్కన వ్యాపారం చేసేవారు దాబా హోటళ్లు, చిరు వ్యాపారులకు ప్రతీ ఒక్కరు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవాలని హైవే నుంచి 30 మీటర్ల వరకు ఖాళీ స్థలాన్ని వదిలేసి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. రోడ్లపై వాహనాలు నిలిపిన మద్యం తాగి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోజువ్యాపారం జరిపే స్థలాల్లో తమ తమ షాపుల్లో ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఈనెల చివరి వరకు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ప్రతి వ్యాపారస్తుడు హైవే అథారిటీ నుంచి పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల ద్వారా 318 మంది చనిపోయారని జిల్లాలోని డిచ్‌పల్లి, ఆర్మూర్ ప్రమాదాల్లో మొదటి స్థానం నిలిచాయని అన్నారు. కొన్ని వ్యాపార సముదాయాల్లో మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని విక్రయించి తమకు పట్టుబడితే జైలు శిక్షతో పాటు యజమాని ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిచ్‌పల్లి సీఐ మల్లేష్, జక్రాన్‌పల్లి ఎస్సై తిరుపతి, ఇందల్వాయి ఇంచార్జి ఎస్సై మనోజ్‌కుమార్, టోల్‌ప్లాజా మేనేజర్ చలపతిరావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

తపాలా బీమా సేవలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



బీమా పాలసీ మేళాలో పాల్గొన్న తపాలా సిబ్బంది

రుద్రూరు, ఫిబ్రవరి 16: తపాలా బీమా సేవలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ ఐపీవో వేణు, ఎస్‌పీఎం టి.శ్రీకాంత్‌లు పేర్కొన్నారు. శుక్రవారం రుద్రూరు పోస్టాఫీసులో ఐపీపీబీ, డీవోపీ, నివాహెల్త్ ఇన్సురెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో బీమా పాలసీ మేళాను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సంవత్సరానికి రూ.555 ప్రీమియం చెల్లించి రూ.10 లక్షల బీమా, రూ.755 ప్రీమియంను చెల్లించి రూ. 15 లక్షల బీమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ బీమాలకు 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల వారికి మాత్రమే ఉంటోందన్నారు. ఈబీమాలు ప్రమాదవశాత్తు సంభవించిన మరణాలకు మాత్రమే వర్తిస్తాయని వారు పేర్కొన్నారు. పాలసీ కోసం మీ దగ్గరలోని పోస్టాఫీసును సంప్రదించాలన్నారు. ఈ మేళాలో తపాలా సిబ్బంది సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కల నర్సరీ పరిశీలన



కూనేపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న అధికారులు

రెంజల్,ఫిబ్రవరి16: మండలంలోని కూనేపల్లి, కిసాన్ తండా గ్రామాలలో శుక్రవారం హరితహారం మొక్కల నర్సరీలను ఎంపీడీవో శంకర్, గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. నర్సరీల స్థితిగతులను నేరుగా పరిశీలించారు. వేసవికాలం ఎండల దృష్ట్యా మొక్కలను కాపాడాలని ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవీపేట,ఫిబ్రవరి16: మండలంలోని నవీపేట, కమలాపూర్, కోస్లీ, యంచలలోని 33/11 సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్‌కో ఏడీఈ సుహాసిని, ఏఈ ప్రవీణ్ కుమార్‌లు తెలిపారు. ఆయా గ్రామాలలోని సబ్ స్టేషన్ల మరమ్మతులలో భాగంగా ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఈ విషయంలో వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

మహిళలు చట్టాలపై అవగాహన ఉండాలి

బోధన్ రూరల్, ఫిబ్రవరి 16 : మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వర్డ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ కూర చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని పెంటాకలాన్ గ్రామంలో గ్రామ మహిళా సంఘం భవనంలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. కమ్యూనిటీ కోఆర్డినేటర్ మాట్లాడుతూ గృహహింస, మహిళలపై జరిగే హింస, కిషోర బాల బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వివరిం చారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రేఖ, బాలకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ సాయికుమార్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పద్మావతి, ఐకేపీసీసీ సీహెచ్‌సురేందర్‌గౌడ్,సమాఖ్యసభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజలకు ఉద్యోగులు అందుబాటులో ఉండాలి

ధర్పల్లి, ఫిబ్రవరి 16: ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ సారిక హన్మంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో బాలకృష్ణను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మండల పరిషత్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. దూరప్రాంతాల నుంచి వివిధ పనులతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఉద్యోగస్తులు వారి సమస్యలను తెలుసుకొని తగిన సలహాలు ఇవ్వాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తేనే తమ ఉద్యోగానికి చేసిన వారిమవుతామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీవో,సిబ్బంది ఉన్నారు.

నగరంలో వన్ డిస్ట్రిక్ వన్ ఎగ్జిబిషన్

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 16: నేడు తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్, నాబార్డు ఆధ్వర్యంలో వన్ డిస్ట్రిక్, వన్ ఎగ్జిబీషన్ పేరిట రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు ఈడీఎం కార్తిక్ తెలిపారు. రాష్ట్రంలో విప్లవాత్మకమైన గ్రామీణ ఆవిష్కరణలో ప్రదర్శించడానికి ఈ వేదిక పనిచేస్తుందన్నారు. వ్యవసాయం, నీటిపారుదల, వ్యర్థాల నిర్ధారణ, గ్రామీణాభివృద్ధి సంబంధించిన ఆవిష్కరణలు దీనిలో ప్రదర్శిస్తారని తెలిపారు. జిల్లాలోని రైతులు, ఉత్పత్తిదారులు ఎక్కువ మొత్తంలో పాల్గొనాలని కోరారు.

బషీరాబాద్ శివారుల్లో పేకాటరాయుళ్ల అరెస్టు

కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 16: మండంలోని బషీరాబాద్ గ్రామశివారుల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్టు కమ్మర్‌పల్లి ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం తమకు అందిన పక్కసమాచారం మెరకు గ్రామ శివారులోని బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడిచేసి ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి 10 వేల 220 రూపాయలు నగదు స్వాధీనం చేసుకన్నట్లు తెలిపారు. వారిపై కేసులు నమోదుచేసినట్లు తెలిపారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.140	రూ.215	రూ. 240
వెన్‌కాబ్(కిలో)	రూ.145	రూ.220	రూ. 250

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.63,800	రూ.58,800	రూ.755

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : మదమే వెబ్ (ఇంగ్లీష్) (12.20)
: తేరి బాతోన్‌మే అయిసాటల్జాదీయా (3.00)
: ఓయ్ (6.10)
: ఊరుపేరు భైరవకోన (9.40)

స్ర్కీన్-2 : ఈగల్ (12.00, 10.00)
: హనుమాన్ (3.20, 6.40)

స్ర్కీన్-3 : రాజధాని ఫైల్స్ (1.00)
: మదమే వెబ్-ఇంగ్లీష్ (4.20, 10.05)
: శివరాయాంచ చావ (మరాఠి) (7.00)

స్ర్కీన్-4 : ప్రవీణ్ ఐపీఎస్ (12.50)
: ఊరుపేరు భైరవకోన (4.20)
: మదమే వెబ్-ఇంగ్లీష్ (7.20)
: తేరి బాతోన్‌మే అయిసాటల్జాదీయా (10.00)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : ఊరుపేరు భైరవకోన (1.40, 7.35, 10.30)
: ఓయ్ (4.25)

స్ర్కీన్-2 : మదమే వెబ్-ఇంగ్లీష్ (11.00, 4.45, 7.30, 10.40)

స్ర్కీన్-3 : ఈగల్ (1.30, 4.30, 7.30)
: హనుమాన్ (10.30)

దేవి : హనుమాన్ (11.15, 2.15, 6.15, 9.15)

లలితమహల్ : ఈగల్ (11.15, 2.15, 6.15, 9.15)

నటరాజ్ : రాజధాని ఫైల్స్ (11.15, 2.15, 6.15, 9.15)

విజయ్ : ఊరుపేరు భైరవకోన (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్